ప్రజాశక్తి

ఆదివారం 10 ఆగస్టు 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

అన్నదాత సుఖీభవలో జాడలేని కౌలు రైతులు

- పెట్టుబడి కోసం ప్రైవేటు వడ్డీలకు అప్పులు
- జిల్లాలో అన్ని పంటల్లో లక్షన్నరమందికి పైనే
- రైతులకు ఏటా మొండిచేయి చూపుతున్న బ్యాంకర్లు



ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

కౌలు రైతులను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా మరిచిపోయింది.వ్యవసాయంలో వీరి పాత్ర గణనీయంగా ఉంది. అన్ని రకాల ఆహార వాణిజ్య పంటలను పండిస్తున్నారు. వీళ్లకు భూమిలేదు. రైతుల నుంచి కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు. గత పదేళ్లలో కౌలు రైతుల సంఖ్య గణనీయంగా పెరిగింది. వ్యవసాయంలో కూలీలుగా ఉన్న ఎస్‌సి,ఎస్‌టి, బీసీ,చిన్నకారు రైతులూ తమకున్న కొంత భూమికి ఇంకొంత తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. ఓ ప్రాంతంలో రైతులు వందమంది ఉంటే కౌలు రైతులు 75 మంది వరకూ ఉంటున్నారు.అంతలా పెరిగారు. వీరు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ ,కేంద్రం ఇచ్చే ప్రధానమంత్రి కిసాన్ పథకంలో లబ్ధి పొందడం లేదు.కౌలు రైతుల జాడే లేదు.వారిప్రస్తావన కూడా లేదు.ఏ ఉద్దేశంతో పెట్టుబడి సాయం చేస్తున్నారో అది కౌలు రైతుల దరికి చేరడం లేదు. సాగులో లేకున్నా భూమిఉంటే మాత్రం వ్యాపారాలు చేస్తున్నా వారికి సాయం అందింది. సిఎం చంద్రబాబు ఇటీవల దర్శి మండలం వీరాయపాలెంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు, కేంద్రం నుంచి రూ.2వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమచేశారు. జిల్లాలో 2,68,165 మందికి రూ.182.74 కోట్లు జమచేశారు. వీరంతా భూమి ఉన్న రైతులు. సాగులోఉన్నా లేకున్నా భూమి ఉన్నందున సాయం పొందారు. జిల్లాలో కౌలు రైతులు అన్ని రకాల పంటల్లో సుమారు లక్షన్నరకుపైగా ఉన్నారు. వీరికి రూపాయ కూడా అందలేదు. కౌలు రైతులు సాగుచేసే భూముల తాలూకు కూడా నగదు రైతులకే జమ అయింది. కారణం భూములు ఎవరిపేరుతో ఉంటాయో రికార్డుల్లో వాళ్లకే సాయం అందుతుంది. ఇపుడూ అలాగే జరిగింది. గతంలోనూ ఇదే జరిగింది. కౌలురైతులు తమకూ సాయం చేయాలని లబోదిబోమంటోన్నప్పటికీ ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయి. గుర్తింపుకార్డులు కొంత మందికి ఇచ్చినా వారికి బ్యాంకుల్లో రుణాలు ▶ 2లో

ట్రాక్టర్‌కు దుండగుల నిప్పు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండలంలోని శతకోడు గ్రామానికి దగ్గరలో ఉన్న పామాయిల్ తోటలో ఉన్న టాక్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి తగలబెట్టారని బాధితుడు గంగవరపు సాంబులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో శతకోడు గ్రామానికి దగ్గరలో ఉన్న పామాయిల్ తోటలో ఉన్న టాక్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని, ఫలితంగా వైర్లన్నీ కాలిపోయి నష్టం వాటిల్లిందని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ధర్మకర్తల నియామకానికి దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలో ప్రసిద్ధి గాంచిన శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ధర్మకర్తల నియామకానికి దేవదాయ శాఖ నోటిఫికేషన్ జారీ అయినట్లు కార్యనిర్వహణా ధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి శనివారం తెలిపారు. నోటిఫికేషన్ విడుదలైన 20 రోజుల లోపు ఆసక్తి కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్న..

ఈసీ, బిజెపిలపై చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్

ప్రజాశక్తి-మార్కాపురం



ప్రజాస్వామ్య బద్ధమైన రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్న ఎన్నికల కమిషన్‌తో పాటు బిజెపిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా ఇవిఎంల ట్యాంపరింగ్, ఓట్ల చోరీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో ఎన్నికల కమిషన్ అధికారులు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. నమోదైన ఓట్ల కంటే అధిక ఓట్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్నారు. 2024 ఎన్నికల్లో దేశ ద్రోహానికి పాల్పడిన బిజెపి కూటమి ప్రభుత్వాలను రద్దు చేయాలన్నారు. ఎన్నికల్లో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో జరిగిన మోసాలను ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టారన్నారు. మొన్నటి వరకు ఎన్నికల్లో మోసంపై ప్రజలకు అనుమానం ఉందన్నారు. ఈ మోసాన్ని రాహుల్‌గాంధీ బహిర్గతం చేసిన తరువాత ప్రజలు నమ్మారన్నారు. దొంగ ఓట్ల కుంభకోణానికి నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్రమోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశభక్తి ముసుగులో ఇటువంటి అరాచకాలకు పాల్పడుతున్నవారు ఏ స్థాయిలో ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ఫలితాలు విడుదలైనప్పటి నుంచి మేధావులు, రాజకీయ విశ్లేషకులు 2024లో జరిగిన ఎన్నికల తీరుపై ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందేనన్నారు. భారత రాష్ట్రపతి ఈ అంశంపై విచారణ చేపట్టి కేంద్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని సూచించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరారు.

ఉల్లాసానికి క్రీడలు అవసరం: జడ్జి

ప్రజాశక్తి-మార్కాపురం



న్యాయవాదుల క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా అదనపు జడ్జి శుభవాణి

ఏ రంగంలో పనిచేసే వారైనా ఉల్లాసానికి క్రీడలు అలవర్చుకోవాలని మార్కాపురంలోని ఆరో అదనపు జిల్లా జడ్జి ఎం శుభవాణి సూచించారు. క్రీడలతో ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మార్కాపురం బార్ అసోసియేషన్ అండ్ స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను జిల్లా అదనపు జడ్జి శుభవాణి శనివారం ప్రారంభించారు. స్థానిక ఎస్‌వికెపి కళాశాల మైదానంలో జరిగిన ఈ పోటీల్లో న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి కిషోర్‌కుమార్ అద్భుత ఆటతో మెప్పించారు. అదనపు మొదటి తరగతి న్యాయమూర్తి ఎం బాలాజీ, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ అలీ జహీర్, వి నాగేంద్రకుమార్, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ఎం సుబ్బారెడ్డి, జూనియర్, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవలో జాడలేని కౌలు రైతులు

(మొదటిపేజీ తరువాయి)

మొక్కుబడిగా ఇస్తారు. దీంతో నిజంగా సాగులో ఉన్న కౌలు రైతులకు దిక్కూమొక్కూ లేకుండా పోయింది. పెట్టుబడి కోసం నానా అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లో ప్రైవేటు వడ్డీలకు రుణాలు తీసుకుని పంటలు సాగుచేస్తున్నారు. పండినా పండక పోయినా ముందుగానే రైతులకు కౌలు చెల్లించి భూమిలోకి దిగుతున్నారు. కోస్తా ప్రాంతంలో కౌలు రైతుల సంఖ్య బాగా పెరిగింది. పేదల్లో వ్యవసాయం చేసుకుంటే గౌరవంగా ఉంటుందనే భావన పెరిగింది. ఎక్కడోచోట అప్పులు చేసి వ్యవసాయంలో ఉంటున్నారు. గతంలో కౌలు రైతుల కోసం అసెంబ్లీలో చట్టం కూడా చేశారు. ఏటా వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాల్సి ఉండగా కేవలం పదిశాతం మందికే ఇస్తున్నారు. అందుకు రైతులే కారణంగా కనిపిస్తున్నారు. కౌలు పత్రాలు ఇవ్వడంలేదు. ఇవి లేనిదే అధికారులు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదు. దీని వల్ల అన్ని కోల్పోతున్నారు. జిల్లాలో వర్జీనియా పొగాకు, బర్లీ పొగాకు, శనగ, మిర్చి, పత్తితోపాటు కూరగాయల సాగులో కౌలు రైతులున్నారు. బాపట్ల జిల్లాలో బర్లీపొగాకును ఈఏడాది నిషేదిస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. దీంతో బర్లీసాగు చేసే భూములకు కౌలు కూడా తగ్గిపోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు రూ.10 వేల వరకూ కౌలు ధరలు తగ్గాయనే చర్చ సాగుతోంది. కౌలుకు ఎవరూ ముందుకు రావడంలేదని రైతుల్లో చర్చ సాగుతోంది. ఇటు కౌలు రూపేణా,అటు అన్నదాత సుఖీభవ లాంటి ప్రభుత్వ పథకాల వల్ల కేవలం భూమి ఉన్న రైతులకే మేలు జరుగుతుంది. సాగులో లేని రైతులకూ అన్నదాత సుఖీభవ కింద సాయం అందింది. రైతులు కౌలు రైతులకు ఆ సొమ్మును ఇవ్వడం లేదు. కౌలు కూడా ముందుగానే ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.ఇక్కడ రైతులను తప్పు పట్టడానికి వీల్లేదు.ఎందుకంటే ప్రభుత్వమే నిజంగా భూమి ఎవరిదైనా సాగులో ఎవరున్నారనే విషయాన్ని వ్యవసాయశాఖ ద్వారా గుర్తించాలి. వారికే సాయాలు చేస్తే కౌలు రైతులకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు. రైతు సంఘం కూడా కౌలు రైతులకు ప్రభుత్వం అమలు చేసే అన్ని పథకాలూ వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరుతోంది. రైతుసంఘం ఆందోళన ఫలితంగానే అప్పట్లో గుర్తింపు కార్డులు ఇచ్చింది. ఇపుడు వాటి ఊసు కూడా వినిపించడం లేదు.ఇక బ్యాంకులు గడప కూడా తొక్కనివ్వడం లేదు. తీసుకున్న రుణాలన్నీ చెల్లించినా తిరిగి రుణాలు ఇవ్వడానికి సంకోచిస్తున్నాయి. కౌలు రైతులకు ఒక్కరికీ అన్నదాత సుఖీభవ కింద సాయం అందలేదని రైతు సంఘం అధ్యక్షుడు జె.జయంతిబాబు ఆందోళన వ్యక్తం చేశారు. అందరూ ప్రైవేటు అప్పులపైనే ఆధారపడి సాగు చేస్తున్నారన్నారు. పంట నష్టపోయినా పరిహారం కూడా లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు ఏదో రకంగా ప్రభుత్వం నుంచి సాయం అందించే విషయం గురించి ఆలోచించాలని ఆయన కోరారు.

CHANGE OF NAME

I, **KALUMURI PADMA, W/o. VENKATA RAO,** resident of House No. 31-181, Main Road, Abhyudayanagar, Addanki Town & Mandal, Prakasam District, Andhra Pradesh. here by declare that my Name is wrongly entered in my Son's Passport is **KALUMURI PADMAVATHI** (Old Name) instead of **KALUMURI PADMA** (New name) due to oversight, and my correct name is **KALUMURI PADMA.** I here by declare the above particulars are true vide affadavit dated. **08.08.2025** before Public Notary, Ongole.

ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

IA : 1134/2022
IA : 1135/2022
IN
MVOP : 231/2015

అనాల వెంకటేశ్వర్లు వగైరా ... పిటీషనర్లు

వర్సెస్

వై.రామలక్ష్మి వగైరాలు ....రెస్పాండెంట్లు

To

R2) బి.రవీంద్రారెడ్డి
తండ్రి వెంకటరెడ్డి, వయస్సు 23 సంవత్సరాలు,
నివాసం : నవభారత్ బిల్డింగు, వెంకట దుర్గా మెడికల్స్, కారు డ్రైవరు, బేరింగ్ నెంబర్ AN 01E-7245 ఒంగోలు, ప్రకాశం జిల్లా

పై నెంబర్ పిటిషన్స్‌లో మీకు నోటీసు నిమిత్తము తేదీ:13-08-2025న వాయిదా అయియున్నది కావున మీరు తేదీ:13-08-2025న పైకోర్టు వారి ఎదుట ఉదయం గం 10.30 నీ.లకు స్వయంగా గాని ప్లీడరు ద్వారా గానీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

ఇట్లు
అడుసుమల్లి రామయ్య
పిటిషనరు తరపు న్యాయవాది
ఒంగోలు
సెల్ : 9440390288

CHANGE OF NAME

It is for general information that I, **VENKATARAMANAIAH KAYITHA** S/o **VENKATESWARLU,** R/o D.No. 2-74, **MITTAMEEDHAPALLI** Village, **Peda Kandukur, Mittameedipalle** Post, **Prakasam** District, Andhra Pradesh 523336 declare that name of mine has been wrongly written as **KAYITHA VENKATARAMANAIAH,** in my minor daughter namely **KAYITHA VENKATASNEHA,** aged 15 years in her 10th class educational documents. The actual name of mine is **VENKATA RAMANAIAH KAYITHA,** which may be amended accor dingly, vide Affidavit Notary, before Sri. Shaik **Yasin Basha,** Giddalur, Regd No.272/2012, Public Notary on Dated: **08-08-2025.**

CHANGE OF SURNAME

I, **JAMEELA BEGUM MOHAMMED,** (Old name) W/o.**SYDUDDIN MOHAMMED,** Resident of D.No.11-2-64/1, Makka maszid Road back side, kandukur, Nellore district - 523105, Andhra Pradesh, Have Changed my surname to **JAMEELA BEGUM SHAIK** (New Name), W/o.**SYDUDDIN MOHAMMED,** Hereafter my name is known as **JAMEELA BEGUM SHAIK** (New Name), W/o.**SYDUDDIN MOHAMMED.**

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

O.S.No: 347/2024

కెనరా బ్యాంక్, కమ్మపాలెం బ్రాంచి,
రిప్రజెంటెడ్ బై బ్రాంచి మేనేజరు ఒంగోలు ... వాది

వర్సెస్

1.వాకా శేషారెడ్డి
2.పుబ్బా రాఘవరెడ్డి ..... ప్రతివాదులు

To

2వ ప్రతివాది
పుట్టా రాఘవ రెడ్డి
తండ్రి దేవదాసు, డోర్ నెంబర్,34, రెడ్డిపాలెం, కారుమంచి ,ప్రకాశం జిల్లా. 523272.

వాది దావా పరిహారము రాబట్టుకోను నిమిత్తం పైనెంబరు మీ పైదావా దాఖలు చేయగా మీకు దావా సమన్లు నిమిత్తము తేది:18-09-2025 ఉదయం 10గంటల 30నిమిషాలు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు లేని యెడల మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు. //

ఇట్లు
దండూరి వెంకటేశ్వర్లు
వాది తరపు న్యాయవాది జిల్లా కోర్టు ఆవరణ,
ఒంగోలు, ప్రకాశం జిల్లా
సెల్ : 9397865123

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

O.S.No: 153/2025

యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా,
ఎన్.కే.ఆర్.ఏమ్. బ్రాంచి,రిప్రజెంటెడ్ బై బ్రాంచి మేనేజరు ఒంగోలు ....వాది

వర్సెస్

విప్పర్ల అరుణ్ కుమార్ ...ప్రతివాదులు

To

ప్రతివాది
విప్పర్ల అరుణ్ కుమార్,
తండ్రి దేవదాసు, రెప- ప్రొప్. అరుణ కుమార్ పార్కింగ్ టైల్స్, సర్వే నం.406/1, ప్లాట్ నం.171, ఆటో నగర్, త్రోవగుంట, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా 523262,
R/o, డోర్ నెంబర్.7-215, న్యామాలపల్లి, పంగులూరు, జే.పంగులూరు మండలం, ప్రకాశం జిల్లా-523261.

వాది దావా పరిహారము రాబట్టుకోను నిమిత్తం పైనెంబరు మీ పై దావా దాఖలు చేయగా మీకు దావా సమన్లు నిమిత్తము తేది:06-11-2025 ఉదయం 10గంటల30నిమిషాలు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు లేని యెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు. //

ఇట్లు
దండూరి వెంకటేశ్వర్లు
వాది తరపు న్యాయవాది జిల్లా కోర్టు ఆవరణ,
ఒంగోలు, ప్రకాశం జిల్లా
సెల్ : 9397865123

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో, ఒంగోలు.

O.S.NO.442/2024

కంభంపాటి సత్యవాణి .....వాది

మరియు

బెల్లం చందు ....ప్రతివాది

To

(D1) బెల్లం చందు
తండ్రి క్రిష్ణమూర్తి, హిందూ, ఉద్యోగి,
ఉప్పుగుండూరు గ్రామము, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా, పిన్ 523 186

నోటీసు

పై నెంబరు సివిల్ దావాలో మీరు ప్రతివాది అయి ఉన్నారు. మీకు నోటీసు జారీ చేయు నిమిత్తం పై దావా తేదీ.25-08-2025కి వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు ఉదయం గం.10.30ని.లకు మీరు స్వయముగా కాని, అడ్వొకేటు ద్వారా కాని, పై కోర్టు వారి ఎదుట హాజరై నీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయటమైనది.

// కోర్టువారి అనుమతితో //

ఒంగోలు
తేది:09-08-2025. ఇట్లు,
పరుచూరి లక్ష్మీకుమారి
వాది తరుపు న్యాయవాది,
ఒంగోలు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

RCC No : 4/2023

1.ఇల్లూరి ఇజ్రాయెల్
2.ఇల్లూరి ప్రశాంతి ..వాదులు

వర్సస్

చల్లగాలి అబ్రహం చనిపోతే ఆయన వారసులు
1. చల్లగాలి రాణెమ్మ
2. చల్లగాలి మాధవి
3. చల్లగాలి కరణ్ దెబోరా
4. చల్లగాలి అయాన్ ..ప్రతివాదులు

To,

ప్రతివాదుల చిరునామా

D1)చల్లగాలి రాణెమ్మ భర్త లేట్ అబ్రహం, వయస్సు సుమారు 50 సం.లు, హిందూ, ఎస్సి, గృహిణి.
D2)చల్లగాలి మాధవి భర్త లేట్ అభినయ్, వయస్సు సుమారు 38 సం.లు, హిందూ, ఎస్సి, గృహిణి.
D3)చల్లగాలి కరణ్ దెబోరా తండ్రి లేట్ అభినయ్, వయస్సు సుమారు 9 సం.లు, హిందూ, ఎస్సి, మైనర్.
D4)చల్లగాలి అయాన్ తండ్రి లేట్ అభినయ్, వయస్సు సుమారు 6 సం.లు, హిందూ, ఎస్సి, మైనర్.

ప్రతివాదులందరి చిరునామా
డోర్ నెం 9-222-18,
అంబేద్కర్ కాలనీ, బెస్తవారిపేట టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు దావాలో వాదులు మీ నుండి దావా పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ:13-08-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 09-08-2025 ఇట్లు
శ్రీ భూపని వెంకటేశ్వరరావు,
వాదుల తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

ప్రజాశక్తి
ఆదివారం 10 ఆగస్టు 2025

ఉద్యోగుల ఆర్థిక విషయాలపై ఉద్యమిస్తాం

ఉమ్మడి సర్వీసు రూల్స్‌తో ప్రమోషన్లు చేపట్టాలి

'ఆపస్' రాష్ట్ర అధ్యక్షులు శవన్నగారి బాలాజీ



మాట్లాడుతున్న ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉద్యోగుల ఆర్థిక విషయాలపై కార్యాచరణ రూపొందించి అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని ఉద్యమిస్తామని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర అధ్యక్షులు శవన్నగారి బాలాజీ పేర్కొన్నారు. ఒంగోలు నగరంలోని ఏకెవికె కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక వర్గ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాలాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయినా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించి ఆర్థిక ఆర్థిక విషయాలపై ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇకనైనా ప్రభుత్వం ఉద్యోగులకు రావాల్సిన 30 వేల కోట్ల ఆర్థిక బకాయిలు విడుదలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేయాలన్నారు. 12వ వేతన సవరణకు సంబంధించి వెంటనే సిట్టింగ్ జడ్జితో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, జూలై 2022 నుంచి వర్తించేలా 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని డిమాండ్ చేశారు. బకాయి పడిన ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు, 2003 డిఎస్‌సి వారికి పాత పెన్షన్ అమలు, హెల్త్ కార్డుల తో మెరుగైన వైద్యం వాటి సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. లేకపోతే త్వరలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాలన్నింటినీ కలుపుకొని ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ఆయన హెచ్చరించారు. ఆపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలులో ఉన్న ఇబ్బందులను వెంటనే సరి చేసి ఎంఈఓలు, డివైఈవోలు, డైట్ లెక్చరర్స్, జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆపస్ సంఘటన కార్యదర్శి సిహెచ్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు యాప్‌ల భారం తగ్గించాలని పదేపదే ఆందోళనలు వ్యక్తం చేస్తున్నా కూడా మరల ఆన్లైన్ వర్క్స్ పెంచి ఉపాధ్యాయులకు బోధన చేసే అవకాశం లేకుండా చేస్తున్నారన్నారు. ఇకనైనా బోధనేతర పనుల నుండి విముక్తి కల్పించి బోధనకే పరిమితం చేయాలని కోరారు. ఏబిఆర్ఎస్ఎం జాతీయ సహ సంఘటన మంత్రి గుంత లక్ష్మణ్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020 అమలు చేసి ఐదు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా వికసిత భారత్ లక్ష్యంగా విద్యా విధానాన్ని తీర్చిదిద్దాలని అందులో ఉపాధ్యాయులందరూ భాగస్వామ్యం అవ్వాలన్నారు. కార్యక్రమంలో 26 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి


సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సిఐటియు అఖిల భారత మహాసభలను విజయవంతానికి ఉద్యోగులు, కార్మికులు సహకరించాలని రాష్ట్ర కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా విస్తృ త సమావేశం కాలం సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేశ్వ రరావు మాట్లాడుతూ మహాసభలు 2025 డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు వాటిల్లే ఎస్ఐఆర్ విధానాలను వ్యతిరేకించాలన్నారు. ప్రజాస్వా మ్యం, సామాజిక న్యాయానికి ముప్పు వాటిల్లే పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండా లని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉద్యోగులు, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వా న్ని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్య దర్శి ఎం. రమేష్ మాట్లాడుతూ ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు, ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు కూడా డిసెంబర్ లోపు జరగనున్నట్లు ఆయన పేర్కొ న్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి గంటేనపల్లి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు జి.వి.కొం డారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పి.కల్పన, టి.రాము, బంక సుబ్బారావు, పి.ఆంజ నేయులు, పి.ఆవులయ్య, టి.రంగారావు, సంఘా ల నాయకులు కొర్నెపాటి శ్రీనివాసరావు, తంబి శ్రీనివాసులు, తంగిరాల మహేష్, బి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.


సీనియర్ పాత్రికేయులు ఎంబికె తిలక్ కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

పిల్లల భద్రతపై మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశం, ఆంధ్రప్రదేశ్‌లో వాహనాల్లో ప్రయాణించే పిల్లల భద్రతపై సర్వే, రోడ్డు ప్రమాదాలు, మరణాలు, చట్టాలు మార్గదర్శకాలు, నిబంధనల అతిక్రమణ మరియు ఆధునిక ప్రమాణాలపై ప్రభుత్వ చర్యలపై ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులు శాఖ మంత్రి నితిన్ గడ్కరి సమాధానమిస్తూ ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదాల వివరాలను రాష్ట్రాల నుంచి కేంద్రం సేకరిస్తుందన్నారు. దేశం మొత్తంలో 2018లో 9,857 మంది, 2019లో 10,950 మంది, 2020లో 7,117 మంది, 2021లో 7,764 మంది మరియు 2022లో 9,528 మంది 18 సంవత్సరాల లోపు పిల్లలు రోడ్డు ప్రమాదాలలో చనిపోగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుసగా 330, 414, 412, 381 మరియు 474 మంది పిల్లలు చనిపోయారని తెలిపారు.


గుంత తీసి మట్టి రోడ్డుపై వేసిన దృశ్యం

గోతులు తీశారు.. పూడ్చడం మరిచారు!

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్

రోడ్డుకు పక్కనే గోతులు తీయడం.. నెలల తరబడి పూడ్చకుండా వదిలేస్తుండడం పట్ల ప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలోని బోయమడుగుల పంచాయతీలో బిఎస్ఎన్ఎల్ సంస్థ సెల్ టవర్ నిర్మించింది. ఈ సెల్ టవర్‌కి డీజీపేట నుంచి ఆర్అండ్‌బి రోడ్డు ప్రక్కనే అండర్ గ్రౌండ్‌లో కేబుల్ ఏర్పాటు చేశారు. ఈ కేబుల్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో అనేక చోట్ల రోడ్డు పక్కనే గోతులు తీశారు. అయితే ఈ గోతులను పూడ్చకుండా నెలల తరబడి అలాగే వదిలేయడంపై ప్రజలు విమర్శిస్తున్నారు. గోతులు తీసిన మట్టి రోడ్డుపైన వేయడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందంటూ వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఈ గోతులు ఎందుకు తీస్తున్నారో అర్థం కావడం లేదంటూ పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి గోతులను పూడ్పించాలని ప్రజలు కోరుతున్నారు.

క్విట్ ఇండియా స్ఫూర్తితో బిజెపిని తరిమికొట్టండి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెడి శీలం


మాట్లాడుతున్న జెడి శీలం

ప్రజాశక్తి-చీమకుర్తి

క్విట్ ఇండియా స్ఫూర్తితో బిజెపి, కూటమి ప్రభుత్వాలను దేశం నుంచి తరిమి కొట్టాలని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు కేంద్ర మాజీ మంత్రి జేడి శీలం పిలుపునిచ్చారు. స్థానిక జే అండ్ ఎం కళ్యాణ మండపంలో శనివారం జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సమస్తాగత నిర్మాణ ప్రణాళిక సభకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సైదా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్తగా పసుమర్తి సుధాకర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా రాజీవ్ గాంధీ విగ్రహం సెంటర్ నుంచి జవహర్ ఆసుపత్రి వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిజెపి పాలనలో భారతదేశం నాశనమైందని, రాజ్యాంగ సంస్థలను స్వార్థానికి వాడుకుంటున్నారని, పేర్కొన్నారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ సందేశాన్ని గ్రామ స్థాయికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. బిజెపి దొంగ ఓట్లతో ఏవిధంగా అధికారంలోకి వస్తుందో, రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను హరించి వేస్తూ ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందో ప్రజలకు తెలియజేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.కె సైదా మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో ఆగస్టు 8వ తేదీన గాంధీజీ క్విట్ ఇండియా పిలుపునిచ్చారని పేర్కొన్నారు. క్విట్ ఇండియా స్ఫూర్తితో బిజెపి అధికార పీఠాన్ని తరిమి కొట్టాలన్నారు. సంతనూతలపాడు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పసుమర్తి సుధాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పట్ల బలమైన గొంతుకగా ఉంటానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పాలపర్తి విజయ్ రాజు, బాపట్ల జిల్లా ఇంచార్జ్ గడ్డం పాల్ విజయ్ కుమార్, గిద్దలూరు సావన్వయకర్త పగడాల రంగస్వామి, కనిగిరి సమన్వయకర్త సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల సుబ్బారావు, మన్నం ప్రసన్నరాజు, నెట్టే సుబ్బారావు, కొప్పుల శంకర్, వేల్పుల వెంకటేశ్వర్లు, ఇరిగినేని నరసయ్య, దుంప ఎలమందరెడ్డి వివిధ నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి


మృతి చెందిన సింగయ్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఆర్‌టిసి బస్సు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి సమయంలో శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలోని కనుమల్ల రోడ్డు వద్ద చోటుచేసుకుంది. ఒంగోలు వైపు నుంచి కావలి వెళుతున్న కెఎస్ ఆర్‌టిసి బస్సు కనుమల్ల రోడ్డులోని ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలో టంగుటూరు మండలం వెలగపూడి గ్రామానికి చెందిన గుంతటి సింగయ్య (43)ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే రోడ్డు మీదపడి మృతి చెందాడు. సింగయ్య రోడ్డు దాటుతున్న సమయంలో బస్సు వేగంగా వచ్చి ఆయన తగిలించుకున్న బ్యాగును ఢీకొట్టింది. ఆ బ్యాగును ఢీకొట్టడంతో సింగయ్య రోడ్డు మీద పడి తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఘటనా స్థలాన్ని పోలీస్ హైవే పెట్రోలింగ్ వాహనంతో పాటు ఎస్సై బి.మహేంద్ర ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి బస్సును పోలీసులు అదుపులోకి తీసుకొని మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సింగయ్య మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం శనివారం నాడు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ బి.మహేంద్ర తెలిపారు.

కుక్కల దాడిలో అడవి దుప్పి మృతి


మృతి చెందిన అడవి దుప్పి

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని వి.బైలు గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతంలో కుక్కల దాడిలో ఓ అడవి దుప్పి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. ఉదయాన్నే గ్రామ సమీపంలోనికి అడవి దుప్పి రాగా గమనించిన కుక్కలు దానిని వెంబడించాయి. గ్రామానికి సమీపంలోని జూలు వాగు వద్ద కుక్కలు అడవి దుప్పిపై దాడి చేసి గాయపరిచి చంపేశాయి. సమీపంలో పొలాల్లో ఉన్న రైతులు ఈ విషయాన్ని గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జగన్నాథ వెంకటేశ్వర్లు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కేశవరావు, తమ సిబ్బందితో సంఘటన స్థలానికి వచ్చి మృతి చెందిన అడవిదుప్పిని పరిశీలించారు. పశువైద్యాధికారి మునీర్ చనిపోయిన అడవిదుప్పికి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారయత్నం..

ప్రజాశక్తి-దొనకొండ : ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారయ్నతం చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ త్యాగరాజు తెలిపిన వివరాల మేరకు.. దొండపాడు గ్రామానికి చెందిన బ్రహ్మయ్య పిల్లలతో ఆడుకుంటున్న ఎనిమిదేళ్ల బాలికకు మాయమాటలు చెప్పి ఇంట్లోకి తీసుకెళ్లి తలుపులు వేశాడు. గమనించిన చుట్టుప్రక్కల వారు వెంటనే వెళ్లి తలుపులు కొట్టగా తీయలేదు. బలంగా కొట్టడంతో తలుపులు తెరచుకున్నాయి. బాలిక ఇంట్లోంచి ఏడుస్తూ బయటకు పరిగెత్తుకుంటూ వచ్చింది. బ్రహ్మయ్య అక్కడ నుంచి పారిపోయాడు. తల్లితండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ త్యాగరాజు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యన్.అగ్రహారం గ్రామ శివారులో ఉన్న వెంగమ్మ గారి కుంట చెరువులో ఈనెల 6వ తేదీన యువకుని మృతదేహం లభ్యమయిందని ఒంగోలు తాలూకా ఇన్‌స్పెక్టర్ విజయకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. చనిపోయిన వ్యక్తి శరీరంపై చొక్కా లేకుండా నల్లటి షార్ట్(లాగు)వేసుకుని ఉన్నాడని, మెడలో నల్ల రంగు తాడుకు తాయత్తు ఉందని, చనిపోయిన వ్యక్తి యొక్క వయసు సుమారుగా 25 నుంచి 30 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. పై వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టిన యెడల ఒంగోలు తాలూకా యస్.ఐ 9121104780, ఒంగోలు తాలూకా సి.ఐ 9121102127 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఆదివాసీల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ


మాట్లాడుతున్న శాసన సభ్యులు నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయం వద్ద ఇటిసి హాలులో ఏర్పాటు చేసిన సభలో శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడారు. తొలుత రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆదివాసీ మహిళలు ఆప్యాయంగా అన్నా అని పిలుస్తూ శాసన సభ్యునికి రాఖీ కట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసుల సాంస్కృతిక జీవనాన్ని, హక్కులను పరిరక్షించాలనే లక్ష్యంతో ఐక్య రాజ్య సమితి నిర్ణయంతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 9న ప్రతీ ఏటా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రజల కోసం పోరాటాలు చేసే వాళ్ళ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ఏకలవ్యుడు, అల్లూరి సీతా రామరాజు, వెన్నెలకంటి స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు. . ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు, నిరాడం బరతకు నిలువ ుటద్దంగా నిలిచే జీవనశైలి ఆదివాసుల సొంతమన్నారు. తమ ప్రభుత్వం ఆదివాసీల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిత్యం కృషిచేస్తుందని అన్నారు. ఆదివాసీల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఆదివాసీ కళలు, జీవన విధానాన్ని కాపాడుకుంటేనే ఉనికిని కాపాడుకున్న వాళ్ళం అవుతామని అన్నారు. ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో, ఆదివాసీల అభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు.

డెంగీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ బాలమ్మ


మాట్లాడుతున్న అద్దంకి ఎంపిడిఒ శింగయ్య

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని పాత మాగులూరులో పారిశుద్ధ్య పనులు నిర్వహణ మెరుగు పరచాలని ఒంగోలు జెడ్‌పి డిప్యూటీ సీఈఒ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి బాలమ్మ అధికారులకు సూచించారు. గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో శనివారం ఆమె పారిశుద్ధ్యం పర్యవేక్షించారు. కాలనీల్లో ఇంటింటికి వెళ్లి డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. డెంగ్యూ నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కాలనీల్లో వీధుల వెంట ఉన్న డ్రైనేజీలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. వైద్య సిబ్బంది జ్వరాల సర్వే పూర్తి చేయాలని అన్నారు. డెంగ్యూ నివారణకు ప్రజలు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి జిర్రా విజయ్ బాబు, ఎంపిడిఒ జ్యోతిర్మయి, ఈఓపిఆర్ డి శివరాం ప్రసాద్ పాల్గొన్నారు.

అద్దంకి : గ్రామాల్లో పారిశుద్ధ్యం ఎప్పటికప్పుడు మెరుగు పరిచాలని ఎంపిడిఒ బి సింగయ్య అన్నారు. మండలంలోని గోపాలపురంలో 'డ్రై డే' నిర్వహించారు. జ్వరాల సర్వే పరిశీలించారు. పంచాయితీ కార్యదర్శి, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పు అన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బట్టిప్రోలు : కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఐలవరంలో ఇంటింటికీ తిరిగి సీజనల్ జ్వరాల పట్ల అవగాహన కల్పించారు. డెంగ్యూ జ్వరం రావడానికి కారణాలు, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సదుపాయాలు పంచాయతీ కార్యదర్శులు కోటేశ్వరరావు, సురేష్ వివరించారు. వీధి వీధి తిరుగుతూ నీటి నిల్వలు అధికంగా ఉన్న చోట ఎబేట్ చల్లి లార్వా నివారణ చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి మహాలక్ష్మి, ఎఎన్ఎం రజని పాల్గొన్నారు.

కర్లపాలెం : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ రాజ్ జిల్లా అధికారి కెఎల్ ప్రభాకరరావు అన్నారు. మండలంలోని చింతాయపాలెంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ఆయన శనివారం పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధులు నియంత్రణ చేయవచ్చని అన్నారు. కొబ్బరికాయలు, ఖాళీ తొట్టెలు, టైర్లు, ట్యూబ్‌లలో నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ ఐనంపూడి శ్రీనివాసరావు, సర్పంచ్ పీతా శ్రీనివాసరావు, కార్యదర్శి రాయడు తపాల్గొన్నారు.


మాట్లాడుతున్న భట్టిప్రోలు కార్యదర్శి కోటేశ్వరరావు


పరిశీలిస్తున్న పిఆర్ అధికారి ప్రభాకరరావు


కర్నాటక హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన ఆర్‌డిఒ పి గ్లోరియా

న్యాయమూర్తి లలితకు అభినందనలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కర్ణాటక హైకోర్టు జడ్జి కన్నెగంటి లలిత ఒక ప్రైవేట్ కార్యక్రమం నిమిత్తం శనివారం బాపట్ల వచ్చారు. ఆమెను ఆర్డీఒ పి గ్లోరియ, తహశీల్దారు షలీమా మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మొక్క అందజేసి అభినందించారు.


పోలీసులకు రాఖీలు కడుతున్న విద్యార్థినులు

పోలీసులకు రాఖీ కట్టిన విద్యార్థినులు

ప్రజాశక్తి - రేపల్లె

రాఖీ పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని భాష్యం స్కూల్ విద్యార్థులు పట్టణ, రూరల్, అర్బన్ పోలీసు అధికారులకు శనివారం రాఖీలు కట్టారు. పోలీసులకు రాఖీలు కట్టడం కేవలం సాంప్రదాయం మాత్రమే కాదని పోలీసు శాఖపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని రూరల్ సీఐ సురేష్ బాబు, అర్బన్ సీఐ మల్లికార్జున్ అన్నారు. విద్యార్థినులకు ఏ సమస్య వచ్చిన పోలీసులు అండగా ఉంటారని అన్నారు. మహిళ రక్షణ కోసం పోలీసు శాఖ శక్తి యాప్ రూపొందించిందని అన్నారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ హృదయ రాజు, ప్రిన్సిపల్ భీమరాజు, హెచ్ఎం వసుంధర పాల్గొన్నారు.


వధూవరులను ఆశీర్వదిస్తున్న అశోక్‌బాబు

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి - అమృతలూరు

మండలంలోని మూల్పూరుకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు గోరికపూడి మరియదాసు, రాజేశ్వరి కుమారుడు గోరికపూడి అశోక్ బాబు, బ్యూల వివాహ వేడుకల్లో వైసిపి ఇన్‌ఛార్జి వరికుటి అశోక్ బాబు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఆలయ షాపులకు బహిరంగ వేలం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని గుల్లపల్లి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ ఆలయ షాపింగ్ కాంప్లెక్స్‌లోని 12 నెంబర్ దుకాణం అద్దెకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వైబి రాజేంద్రప్రసాద్ తెలిపారు. మూడేళ్ల అద్దె కాలపరిమితితో నిర్వహించే వేలంలో పాల్గొనే వారు రూ.10వేల ధరావత్తు చెల్లించి పాల్గొనాలని తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఆలయం వద్ద నిర్వహించే బహిరంగ వేలం పాటలో పాల్గొనాలని కోరారు. పాట పాడుకున్న హెచ్చుపాట దారుడు ఏడాది అద్దె ముందుగా చెల్లించాలని తెలిపారు.

పందిళ్ళపల్లిలో ఫీవర్ సర్వే


డెంగీ బాధితులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ రాజేష్

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని పందిళ్ళపల్లిలో ఇంటింటికి వైద్య సిబ్బంది వెళ్లి ఫీవర్ సర్వే ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. గ్రామంలోని 100 ఇళ్లలో ఫీవర్ సర్వే చేయగా తాజాగా రెండు డెంగీ కేసులు వెలుగు చూశయి. దీంతో డెంగీ కేసుల సంఖ్య ఐదుకు చేరుకుంది. పందిళ్ళపల్లి సచివాలయంలో రెడ్డిపాలెంలో ఫీవర్ సర్వే చేశారు. ఈ సర్వేలో డాక్టర్ జయకుమార్, ఎంపిహెచ్ఈఓ నరసింహారావు, పిహెచ్ఎన్ ఇమాంబి, హెల్త్ సూపర్వైజర్ ప్రభావతి, ఎంఎల్ఎన్ ఎఎన్ఎం కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్ ప్రసన్న కుమార్ పందిళ్ళపల్లికి సంబంధించిన ఆశాలు ఈ సర్వే సందర్భంగా వేటపాలెం ఎంపిడిఒ ఎం రాజేష్ బాబు, డిప్యూటి ఎంపిడిఒ అన్నం శ్రీనివాసరావు, పందిళ్ళపల్లి సెక్రటరీ తాటి మాల్యాద్రిరావు సందర్శించి బాధితులతో మాట్లాడారు. జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. సమయానికి మందులు వేసుకొని పుష్టికరమైన ఆహారం తీసుకోవాలని సూచించా రు.

దోమల నివారణకుచర్యలు తీసుకోవాలి


కొబ్బరి బోండాల వ్యాపారులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి - బాపట్ల

దోమలు వృద్ధి చెందకుండా కొబ్బరి నీళ్లు తాగి పడేసిన బోండాలను ముక్కలు చేసి పారిశుద్య సిబ్బందికి అందజేయాలని ఆర్డిఓపి పి గ్లోరియా వ్యాపారులకు సూచించారు. పట్టణంలోని అనేక ప్రాంతాల్లో ఆమె శనివారం పర్యటించారు. వ్యాపారులు పరిసరాలు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. దోమలు పెరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కుళ్ళిపోయిన కూరగాయలు, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, నీటిని నిల్వ లేకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. కాలానుగుణ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్న నేపథ్యంలో చిరు వ్యాపారాలు చేసే ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. కొబ్బరి బోండాలు అదేవిధంగా పడేయడం వల్ల దోమలకు ఆవాసాలుగా మారుతాయని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు తాగే నీటిని కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ఏదైనా చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణమే వైద్యులను సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో ఆర్ఎంపిలుగా వైద్యం అందించే వారి వద్ద వైద్యం కాకుండా వైద్యశాలకు వెళ్లి వైద్యుల ద్వారా వైద్య సేవలు పొందాలని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు సలీమా, ఎంపిడిఒ బాబురావు పాల్గొన్నారు.

'స్వామినాథన్' సిఫార్సులు అమలు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

వ్యవసాయం అభివృద్ధి చెంది, రైతులు సుభిక్షంగా ఉండాలన్నా, దేశం ప్రగతి సాధించాలంటే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో స్వామినాథన్ శతజయంతి సభ శనివారం నిర్వహించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జుజ్జూరి జయంతి బాబు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలన్నారు. వ్యవసాయ సంక్షోభం నివారణకు 2004లో ఏర్పాటు చేసిన స్వామినాథన్ కమిషన్ రైతులకు సి 2 ప్లస్ 50 శాతంలో ఫార్ములతో మద్దతు ధర, నాలుగు శాతం వడ్డీకే రుణాలు, నీటి వనరుల విస్తరణ వంటి కీలక సూచనలు చేసినట్లు గుర్తుచేశారు. మోడీ ప్రభుత్వం ఆ సిఫార్సులను అమలు చేయడం లేదన్నారు. వ్యవసాయంలో రైతుల సంఖ్యను తగ్గించే విధానాలు అమలు చేస్తున్నదని విమర్శించారు. పది శాతానికి మించి రైతాంగం అవసరం లేదని, వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేలా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. రైతుల భవిష్యత్తు కోసం, వ్యవసాయాన్ని కాపాడుకోవడానికి, ఈ సిఫార్సుల అమలు కోసం రైతులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు, సీనియర్ నాయకులు పెంట్యాల హనుమంతరావు, టి.శ్రీకాంత్, బెజవాడ శ్రీనివాసరావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, ఊసా వెంకటేశ్వర్లు, గాలి వెంకట్రామిరెడ్డి, పంటా ఏడుకొండలు, సందు వెంకటేశ్వర్లు, ప్రసాదు, రాజశేఖర్ రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కష్ణయ్య


అన్నదానం చేస్తున్న డాక్టర్ సీతారామయ్య

సేవా కార్యక్రమాలు అభినందనీయం

పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ సీతారామయ్య

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం మంచి సంప్రదాయమని పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కె. సీతారామయ్య తెలిపారు. షేక్ అన్సర్ బాషా పుట్టిన రోజు వేడుకలను స్థానిక సంతపేటలోని శివం శరణాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం డాక్టర్ సీతారామయ్య మాట్లాడుతూ శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కరోనా సమయంలో కూడా వారు ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల ద్వారా తమ పుట్టినరోజులను జరుపుకుంటే ఇంకొకరికి మేలు చేసినవారవుతామని పేర్కొన్నారు. మానవతా సేవా సంస్థ ఛైర్మన్ మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ మూడు సంవత్సరాలకు పైగా శివం ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు తో పాటు నిస్వార్ధంగా ప్రతిరోజు ప్రతినిత్యం అనాధలు, యాచుకులు, పేదలకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు సేవలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్‌లోనూ సేవా కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా శివం నిత్య అన్నదాన వాహనం ద్వారా 300 మంది పేదలకు భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో అయినా బత్తిన ఘన శ్యామ్, తాతా ప్రసాద్, కార్పొరేటర్ మలగా రమేష్ , ఎంపీ మాగుంట పిఎ ఓగిరాల వెంకట్రావు, బాలకష్ణ, శివం ఫౌండేషన్ ఛైర్మన్ గొల్లపూడి శ్రీహరి, కిట్టు ,ఆన్సర్ పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

- జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు
- ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

గిరిజనుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దష్టి సారించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు తెలిపారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డిఆర్‌ఒ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జిల్లా గహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీనివాస ప్రసాద్, గిరిజన సంఘాల నాయకులు హాజరయ్యారు. తొలుత అంబేద్కర్, గిరిజన వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ గిరిజన హక్కులను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఇటీవల పుల్లలచెరువు మండలం నరజాముల తండాలో గిరిజనులు సాగుచేస్తున్న భూములపై అటవీశాఖ అభ్యంతరాల నేపథ్యంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సర్వే చేయించి నివేదిక పంపినట్లు తెలిపారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం, అభివద్ధికి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తుందన్నారు. అనంతరం ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో మెరుగైన మార్కులు సాధించిన ఇద్దరు గిరిజన విద్యార్థులకు గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ లక్ష్మా నాయక్ ఆర్థికసాయం అందజేశారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రతి ఏడాది ఇలాంటి ప్రోత్సాహం అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక నత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు పేరం సత్యం, యాకసిరి నాగరాజు, ఆర్.సైదా నాయక్, కత్తి బుజ్జమ్మ, ఇండ్ల సుజాత, కె.సేవ్యా నాయక్, చెవుల అంజయ్య, నిమ్మల ఈదన్న, బానావత్ వెంకటేష్ నాయక్, యాకసిరి జాలయ్య, ఎం.బాలు నాయక్, బి.మంతన్న తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేస్తున్న అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బంకా చిరంజీవి

హాస్టల్ తరలింపు నిర్ణయం ఉపసంహరించాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యార్థి, ప్రజాసంఘాల డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

కనిగిరిలోని బీసీ–2 బాలుర హాస్టల్‌ను వేరే ప్రాంతానికి తరలించాలన్న బీసీ సంక్షేమ శాఖ నిర్ణయంపై విద్యార్థి, ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. హాస్టల్ కోసం ఐక్యపోరాటం నిర్వహించనున్నట్లు వారు ప్రకటించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు సిహెచ్. వినోద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బంకా చిరంజీవి, చేతివత్తిదారుల కమిటీ జిల్లా కార్యదర్శి రావెల మాలకొండయ్య, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురాం, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్. రాజశేఖర్, ఏపీ జెఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్, రజక వత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు మాట్లాడారు. హాస్టల్ తరలింపు నిర్ణయం విద్యార్థుల చదువులకు భంగం కలిగించే చర్యగా ధ్వజమెత్తారు. స్థానికుల అభిప్రాయాలు సేకరించకుండా, కనీస పరిశీలన లేకుండా, తీసుకున్న నిర్ణయం అన్యాయమని విమర్శించారు. వెలిగండ్ల మండలం ఇమ్మడి చెరువు ప్రాంతానికి హాస్టల్ అవసరం అయితే, కనిగిరి నియోజకవర్గంలో తక్కువ మంది విద్యార్థులతో నడుస్తున్న లేదా మూతబడిన హాస్టళ్ల లో ఏదో ఒక హాస్టల్ ను తరలిస్తే ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. బాగా నడుస్తున్న హాస్టల్‌ను తరలించడం వెనుక మతలబు ఏముందో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తక్షణమే జోక్యం చేసుకోవాలన్నారు. విద్యార్థులు హాస్టల్ తరలింపు అంశంపై సోమవారం అన్ని సంఘాల నాయకులతో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేయాలని, అవసరమైతే కోర్టును ఆశ్రయించిన్యాయపోరాటం చేయాలని తీర్మానించారు.


ధర్నాకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరిస్తున్న రజక సంఘం నేతలు

కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి

- జిల్లా రజక వృత్తిదారుల సంఘం
- కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

రజక వత్తిదారుల ఉపాధికి భద్రత, సామాజిక రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉద్యమంలో భాగంగా ఈనెల 25న కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం ప్రకాశం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు టంగుటూరు రాము అధ్యక్షతన సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాకు సంబంధించి కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల మాలకొండయ్య మాట్లాడుతూ రజకులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, 50 ఏళ్లు నిండిన వారికి పెన్షను, సామాజిక రక్షణ చట్టం అమలు లాంటి ప్రధాన డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఒంగోలు కలెక్టరేట్ వద్ద కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికీ కులవివక్ష కొనసాగుతుందన్నారు. శ్రమకు తగిన వేతనం కోరితే వేధింపులు తప్పడంలేదన్నారు. పట్టణ ప్రాంతాల్లో రజక వత్తి బడా పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్ళి వత్తిదారులు. కూలీలుగా మారుతున్నారని తెలిపారు. అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్, ఇస్త్రీదారులుగా వలస జీవితం కొనసాగిస్తూ ఇరుకు గదుల్లో నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వత్తి చెరువుల భూమికి హక్కులు, పట్టణాల్లో ఇస్త్రీ రేట్ల పెంపు, భూ పంపిణీ, రిజర్వేషన్లు తదితర సమస్యల పరిష్కారం కోసం 25న కలెక్టరేట్ నిర్వహిస్తున్న ధర్నాలో రజక వృత్తి దారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కష్ణయ్య, చీమకుర్తి కోటేశ్వరరావు, అవులమంద రమణమ్మ, సహాయ కార్యదర్శి మంచి కలపాటి శ్రీనివాసులు, సర్వేపల్లి యోగమ్మ పాల్గొన్నారు.


ఓటర్లను అభ్యర్థిస్తున్న ఆనందబాబు

ఎన్నికల ప్రచారంలో ఆనందబాబు

ప్రజాశక్తి - వేమూరు

ఒంటిమిట్టలో ఈనెల 12న నిర్వహిస్తున్న జడ్‌పిటిసి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఒంటిమిట్ట మండలం మలకట్ పల్లెలో వేమూరు శాసన సభ్యులు నక్క ఆనందబాబు శనివారం ప్రచారం నిర్వహించారు. కడప జిల్లా ఒంటిమిట్ట మండలం మలకట్‌పల్లిలో ఓటర్లను కలిసి జడ్పీటీసీ టిడిపి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు.


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు వాకా రాజశేఖరరెడ్డి

కంటి వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని బూదవాడలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ యూత్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి 100మంది హాజరయ్యారు. ఒంగోలుకు చెందిన సీర్షిఫ్ను నేత్రాలయం వైద్యులు నిర్వహించిన శిబిరాన్ని స్థానిక టిడిపి నేత కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. శిబిరంలో విశ్రాంతి ఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ వాకా రాజశేఖరరెడ్డి నేత్ర పరీక్షలు నిర్వహించారు. 26మందికి చత్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. వీరికి ఎన్టీఆర్ భరోసా ద్వారా ఉచిత ప్రయాణం, వసతి కల్పించి ఉచితంగా చత్ర చికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డివైఎ నరసింహారావు, పిఆర్ఓ వందనం, సిబ్బంది రమణ, రామయ్య, సుచిత్ర, గౌస్ పాల్గొన్నారు.


గుంతలమయమైన సంతమాగులూరు రోడ్డు

గుంతల మయంగా రహదారి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని సంతమాగులూరు నుండి పత్తేపురం శివారు వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి మోకాళ్ల లోతున గుంతల పడి అధ్వానంగా మారింది. ఈ రహదారిపై ఆర్టీసీ బస్సులు నరసరావుపేట నుండి సంతమాగులూరు మీదుగా బల్లికురవ, అద్దంకి వెలుతుంటాయి. గురిజేపల్లి, బల్లికురవ క్వారీల నుండి గ్రానైట్ లోడుతో లారీలు నిత్యం తిరుగుతుంటాయి. రోడ్డు గుంతల మయంగా మారడంతో కార్లు, ఆటోలు అటువైపు వెల్లడంలేదు. ఆర్ అండ్ బి అధికారులు రోడ్డుపై ఏర్పడిన గుంటల్లో తట్టెడు మట్టి కూడ వేయించడం లేదు. రహదారి గుంతల మయంగా ఉండడంతో గ్రానైట్ ట్రాలీలు తిరగబడిన ఘటనలు ఉన్నాయి. భారీ వాహనాలు అధిక లోడుతో తిరగడం వల్ల గుంటలు ఇంకా పెరుగుతున్నాయని అన్నారు. వాహనాలు నిదానంగా నడపాల్సి వస్తుందని వాహనాలు డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతల రోడ్డులో ప్రయాణం నరకప్రాయంగా ఉందని చెబుతున్నారు. ప్రమాదాల బబారిన పడటం తోపాటు వాహనాలు పాడవుతున్నాయని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అద్వానంగా ఉన్న రోడ్డు నిర్మాణం చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి - చీరాల


క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

స్థానిక విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల్లో ఆంధ్ర ప్రదేశ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ 36వ అథ్లెటిక్స్ ఛాంపి యన్షిప్ పోటీలను శాసన సభ్యులు ఎంఎం కొండయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతటి ప్రతిష్టాత్మక పోటీలు చీరాలలో నిర్వహించే బాధ్యత తీసుకున్న తెలుగుదేశం నియోజక వర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాద్, కమిటీ సభ్యులను అభినందించారు. రానున్న రోజుల్లో క్రీడాకారులను ప్రోత్సహించే మరిన్ని రాష్ట్ర స్థాయి పోటీలు చీరాలలో నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి బాలురు, బాలికలు కలిపి 1500 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. ఆగస్టు 9, 10, 11 తేదీల్లో మూడు రోజులపాటు విభిన్న విభాగాల్లో పోటీలు జరగనున్నట్లు తెలిపారు. మొదటిసారి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు పట్టణంలో జరుగుతున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు హాజరై ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధనరావు, కాలేజీ ప్రిన్సిపాల్ పొగడదండ రవికుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు, ఆర్గనైజింగ్ కమిటీ అరుణ్ పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - పర్చూరు


మాట్లాడుతున్న డిప్యూటి కలెక్టర్ లవన్న

మండలంలోని అన్ని గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని డిప్యూటీ కలెక్టర్ ఎస్ లవన్న పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండలంలోని చెరుకూరు, రమణాయపాలెం, అడుసుమల్లి, బోడవాడ గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండల స్థాయి అధికారులతో కలిసి సందర్శించారు. చెరుకూరు పిహెచ్‌సిని పరిశీలించారు. పిహెచ్‌సి పరిధిలోని గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. చుట్టుపక్కల నీళ్లు నిలువకుండా చూసుకోవాలని చెప్పారు. పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. మురుగునీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, దోమల లార్వా నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మురుగు నీరు ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని చెప్పారు. గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని చెప్పారు. రమణాయపాలెంలోని ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాన్ని సందర్శించారు. బోడవాడలో తాగునీటి పధకం పరిశీలించారు. ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని ఆదేశించారు. ట్యాంకులు, చెరువుల్లో క్లోరినేషన్ చేయాలని తెలిపారు. అడుసుమల్లిలో ఇంటింటి క్యాంపెయిన్ నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో గూగుల్ మీట్ నిర్వహించారు. పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వి ప్రద్యుమ్న కుమార్, డిప్యూటీ ఎంపిడిఓ కె సత్యనారాయణ, చెరుకూరు పిహెచ్‌సి డాక్టర్ గౌతమ్, రమణాయపాలెం, బోడవాడ కార్యదర్శులు హరిప్రసాద్, వెంకటేష్ పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై దృష్టి పెట్టండి

ప్రజాశక్తి - అద్దంకి


మాట్లాడుతున్న కమిషనర్ డి రవీంద్ర

పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద సింగల్ యూజ్ ప్లాస్టిక్ కవర్స్ నిషేదంలో భాగంగా అవగాహన కరపత్రాల తోపాటు 500 జూట్ బ్యాగులు పాదచారులు, వాహన చోదకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ డి రవీంద్ర మాట్లాడారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్స్ బ్యాన్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్స్ వాడకం వలన ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. వీటికి ప్రత్యామ్నయంగా జూట్, కాటన్, బయో బ్యాగులు వాడుకుని ఆరోగ్యకర వాతావరణం నిర్మించుకుందామని అన్నారు. దుకాణ దారులు స్వచ్ఛందంగా నిషేదం పాటించాలని సూచించారు. డిసెంబర్ తర్వాత పెనాల్టీలు విధిస్తామని తెలిపారు. ప్రజారోగ్య వేదిక అధ్యక్షులు డాక్టర్ కావూరి రఘుచంద్ మాట్లాడుతూ సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్స్ నిర్మూలించుకపోతే మానవునితోపాటు జీవరాశులన్నింటికీ పెనుముప్పు పొంచి ఉన్నదని చెప్పారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు విక్రయించవద్దని చెప్పారు. ప్లాస్టిక్ పర్యావరణానికి తీవ్రమైన ప్రమాదం కలిగిస్తాయని అన్నారు. ప్లాస్టిక్ కవర్ల వల్ల పట్టణాల్లో మురుగు కాల్వల్లో అడ్డుపడి మురుగు కాల్వల పారుదల లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మురుగు నిలిచి దోమలు పెరిగి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. మన్నం త్రిమూర్తులును అభినందించారు. పుట్టిన రోజు వేడుకల ఖర్చును సామాజిక అవసరాలకు ఖర్చు చేయడం అభినందనీయమని అన్నారు. పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సవాలు వంటి కార్యక్రమాలను సామాజిక ప్రయోజనాలకు అనుగుణంగా చేపట్టడంలో త్రిమూర్తులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ డి బలరామిరెడ్డి, కె ముత్తయ్య, తోకల శీను, షేక్ కరిముల్లా, అన్నబత్తిన రమేష్, గంగినేని బాబు, పవన్, శ్రీను, సుధాకర్, కరిముల్లా పాల్గొన్నారు.


మొక్కలు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

మిద్దెలపై మొక్కలు పెంచాలి

ప్రజాశక్తి - చీరాల

పట్టణాల్లోని ఇళ్ల బాల్కనీల్లో, మిద్దెలపై తోటలు పెంచడం అలవాటు చేసుకోవాలని న్యాయవాది బండారు పల్లి హేమంత్ కుమార్ సూచించారు. సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణాల్లో అనేక భవనాపై పచ్చని మొక్కలతో కళ కళలాడుతున్నాయని అన్నారు. టెర్రస్ ఫార్మింగ్ ద్వారా ఇంటిమీదే పంటల సాగు జరుగుతోందని తెలిపారు. గార్డెనింగ్ వల్ల స్వచ్ఛమైన కూరగాయలు తక్కువ సమయంలో లభిస్తాయని తెలిపారు. తోటపని అభిరుచి నెరవేరడంతో పాటు పరిసరాల్లో ప్రాణవాయువు శాతం పెరుగుతుందని చెప్పారు. అనంతరం ఉచితంగా మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్నర్ విల్ ప్రతినిధి ఐ సుభాషిణి, వేటపాలెం పట్టభద్రుల సంఘం అధ్యక్షులు పత్తి వెంకట సుబ్బారావు, గ్రీన్ కోర్ ప్రతినిధి పవని భాను చంద్రమూర్తి, యుటిఎఫ్ అధ్యక్షులు బి బిక్షాలు బాబు, సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్ ప్రతినిధులు ఎం జానమ్మ, క్రిస్టోఫర్, మాధవీలత పాల్గొన్నారు.

మొలకెత్తని గుమ్మడి విత్తనాలు

ప్రజాశక్తి - మార్టూరు


మొలకెత్తని గుమ్మడి వినత్తనాలు

మండలంలోని బొల్లాపల్లికి చెందిన వీరవల్లి శ్రీనివాసరావు గత జులై 24న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సీడ్స్ షాపులో 9పాకెట్ల గుమ్మడి విత్తనాలు రూ.11,700కు కొనుగోలు చేశాడు. ఆ తర్వాత రోజైన 25న భూమిలో విత్తినప్పటికీ 15 రోజులు గడిచిన మొలక శాతం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. షాపు యజమాని వద్దకు వెళ్లి తన బాధ చెప్పుకున్నాడు. కంపెనీ ప్రతినిధులు వచ్చి పొలం చూసే విధంగా చేయాలని కోరడంతో కంపెనీ ప్రతినిధులు వచ్చి పొలం చూసి ఏమి చెప్పకుండా వెళ్ళిపోయారని తెలిపారు. జిల్లా, మండల అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు. నకిలీ విత్తనాలు రైతుకు అంటకట్టిన కంపెనీ యజమానులపై చర్యలు తీసుకోవాలని, రైతుకు పరిహారం ఇప్పించాలని రైతు సంఘం మండల కార్యదర్శి వీరవల్లి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వై రాంబాబు, బి సూరిబాబు పాల్గొన్నారు.


గుర్రపుడెక్క తొలగిస్తున్న దృశ్యం

ఏలూరి కృషితో కాలువకు మహర్దశ

ప్రజాశక్తి- కారంచేడు

శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు కృషితో కొమ్మమూరు కాలువకు ఆధునీకరణ పనులు ఊపొందుకున్నాయి. కారంచెడు, కుంకలమర్రు గ్రామాల మధ్య కొమ్మమూరు కాలువ 78.685 కిలోమీటర్ వద్ద సర్ప్లస్ ఎస్కేప్ షట్టర్లు, ఐరన్ ఛానెల్ల పునరుద్ధరణ కోసం రూ.21.98 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేశారు. కాలువ కట్టలు బలోపేతం చేయడం, గుర్రపు డెక్క తొలగించారు. భారీ వర్షాలు, వరదలు, ఇతర విపత్తుల సమయంలో కాలువలో అధిక నీటి ప్రవాహాన్ని సులభంగా నియంత్రించవచ్చు. ఈ పనుల ద్వారా స్థానిక రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెబుతున్నారు.

రజక యువతిపై దాడి చేసిన వారినిశిక్షించాలి

- బాధితురాలిని ఏరియా వైద్యశాలలో పరామర్శించిన రజిక వృత్తిదారుల నాయకులు
- నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్


దేవికను పరామర్శిస్తున్న రజిక వృత్తిదారుల సంఘం నాయకులు

ప్రజాశక్తి - చీరాల

మండలం కారంచేడులో రజక వృత్తిదారులపై కులం పేరుతో దుషించి, దాడి చేసిన ఘటనపై రజక వృత్తి దారుల సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రజక వృత్తి దారుల సంఘం జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు పేరాల జనార్ధన్, పి కొండయ్య డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ యార్లగడ్డ శ్రీకృష్ణ, ఆయన భార్య సుజాత అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న రజకులైన కృష్ణకుమారి, కోటి రత్నం, సునీత, నాగేశ్వరరావుపై కర్రలతో దాడి చేసి, తీవ్రంగా గాయపర్చినట్లు ఆరోపించారు. అంతటితో ఆగకుండా ఇనుపరాడ్డుతో మూగ, చెవిటి యువతి పొదిలి దేవికపై దారుణంగా దాడి చేశారని, అసబ్యంగా వ్యవహరించినట్లు తెలుస్తోందని అన్నారు. జుట్టు పట్టుకొని లాగడమే కాకుండా, వంటిపై చెయ్యి వేసి అవమానించారని మూగ సైగల ద్వారా ఆ యువతి తెలిపిందని అన్నారు. ఆ దాడిలో తల పగిలి, విపరీత రక్తస్రావం కావడంతో ఆమె స్పృహ కోల్పోయిందని తెలిపారు. అనంతరం చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ అందించడంతో ప్రాణాపాయం తప్పిం దని ఆమె తల్లి, దండ్రులు తెలిపారు. ఈ ఘటన 8న ఉదయం జరిగినప్పటికీ 9వతేదీ సాయం త్రం వరకు కేసు నమోదు చేయకపోవడం ఏమిటని పోలీసులను ప్రశ్నించారు. దోషులను రక్షించేందుకే దేవిక తల్లి, దండ్రులపై పోలీసుల కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల వాళ్లు తిట్టగలిగే స్థితిలో లేరని, కులం పేరుతో తిట్టడం జీఒ నెంబర్ 38 ప్రకారం నేరమని గుర్తుచేశారు. రజక మూగ యువతిపై దాడికి పాల్పడిన నిందితులపై వెంటనే కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధికార టిడిపి నేతలు కేసు నమోదు కాకుండా అడ్డుకోవడం తగదని హెచ్చరించారు. యువతి దేవిక ఒంటిపై గాయాలు ఉన్నాయని, ఇది దాడికి నిదర్శనమని పేర్కొన్నారు. నిందితులను అరెస్టు చేయని పక్షంలో ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న అశోక్ బాబు

వైసిపి కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

'బాబు షఉరిటీ, మోసం గ్యారెంటీ' కార్యక్రమం మండలంలోని అద్దేపల్లిలో శనివారం నిర్వహించారు. వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అబద్ధపు హామీలతో ప్రజలను ఎలా మోసం చేశారని ఆరోపించారు. ప్రజలకు మాయ మాటలు చెబుతూ పథకాల గురించి ప్రశ్నిస్తే రెడ్ బుక్ పేరుతో అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. అనంతరం టిడిపి పాలనతో విసుగు చెందిన ఇరువురు బొజ్జా నాగమల్లెసేరావు, కొమ్మల జాన్ పాల్ వైసిపిలో చేరారు. వారికి వైసిపి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు, ఎంపీపీ డివి లలిత కుమారి, మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ కౌతరపు పిచ్చయ్య శాస్త్రి, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ సిరాజుద్దీన్, భట్టిప్రోలు పట్టణ అధ్యక్షులు కుందేటి రమేష్, ఎంపిటిసి కౌతరపు పద్మావతి పాల్గొన్నారు.


చినమల్లవరంలో ఫాగింగ్ చేస్తున్న దృశ్యం

చినమల్లవరంలో ఫాగింగ్

ప్రజాశక్తి - పంగులూరు

జిల్లా వ్యాప్తంగా వైరల్ జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ప్రత్యేక అధికారి ఎం అనంతరాజు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు నిర్వహించారు. మండలంలోని చిన్నమల్లవరం, కళ్ళంవారిపాలెం, బూదవాడ గ్రామాల్లో శనివారం ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. నీరు నిలువ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయించి, ఎబౌట్ ద్రావణం స్ప్రే చేయించారు. వీధుల వెంట ఫాగింగ్ చేశారు. చెత్తను సంపద కేంద్రాలకు తరలించారు. జ్వరంతో ఉన్న వారిని సర్వే చేయించాలని వైద్యాధికారి శివ చెన్నయ్యను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు నిరంతరం చేపట్టాలని, ఎక్కడైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె సుమంత్, వైద్యాధికారి కె శివ చెన్నయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ అంగిరేకుల శివయ్య, పంగులూరు పంచాయతీ కార్యదర్శి రాంబాబు పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుధ్య పనులు


పారిశుధ్య పనులు పర్యవేక్షిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో అన్ని ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగు పర్చి సీజనల్ వ్యాధుల నివారణకు మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతి పదికన శనివారం పారిశుధ్య పనులు చేపట్టారు. పట్టణంలో లోతట్టు ప్రాంతమైన 3వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీలో నిలిచిన వర్షపు నీటిని తొలగించారు. జెసిబి సాయంతో వర్షం నీరు నిలిచిన ప్రాంతంలో కాలువలు తీసి మోటర్ల ద్వారా డ్రైనేజీలోకి మళ్ళించారు. దోమల నివారణకు నేలపై యాంటీ లార్వాల్ పిచికారి చేసి బ్లీచింగ్ చల్లించారు. పట్టణంలోని అన్ని నీటి కుంటల్లో గంబూషియా చేపలను వదిలినట్లు తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సిహెచ్ కరుణ, పురపాలక, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాపట్ల : గ్రామాల్లో డెంగ్యూ వ్యాధి ప్రబలుతున్న నేపథ్యంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు డిప్యూటి ఎంపిడిఒ రామకృష్ణ తెలిపారు. మండలంలోని చెరువు జమ్ములపాలెంలో శనివారం జరిగిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ఎంపిడిఓ బి బాబురావు, పంచాయతీ కార్యదర్శి జున్ను మరియమ్మ శనివారం పరిశీలించారు. అనంతరం తూర్పు బాపట్ల పంచాయతీ పరిధిలోని హైదర్‌పేట, నందిరాజుతోట ప్రాంతంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న కొబ్బరి బోండాల వ్యర్ధాలను తొలగించారు. ఆయా ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు తొలగించి దోమలు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు : ఎంపిడిఒ



మాట్లాడుతున్న ఎంపిడిఒ శింగయ్య

ప్రజాశక్తి - అద్దంకి

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పర్చాలని, ఎప్పటికప్పుడు మురుగు తొలగించాలని ఎంపిడిఒ బి సింగయ్య అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి ఎంపిపి అవిసిన జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అభివృద్ధిపై వివరించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ పారిశుధ్యంపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మురుగు కాలవల్లో ఆయిల్ బాల్స్ వేయడం, దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎఒ కొర్రపాటి వెంకట కృష్ణ మాట్లాడుతూ ఈపాటికే ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో నగదు జమ చేసిందని చెప్పారు. ఆధార్ లింకు లేకపోవడం వంటి సాంకేతిక కారణాలతో కొందరు రైతుల ఖాతాల్లో నగదు జమ కాలేదని, అలాంటి వారు వెంటనే నమోదు చేయించుకుని సాంకేతిక సమస్య పరిష్కరించుకోవాలని చెప్పారు. ఆ తర్వాత అన్నదాత సుఖీభవ వర్తిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వివేకా పాస్టర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం


మంటలు అర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలోని సూర్యలంక రోడ్డులో ఉన్న వివేకా పాస్టర్ స్కూల్లో విద్యుదాఘాతంతో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో రూ.లక్ష ఆస్తి నష్టం వాటిల్లిందని అగ్నిమాపక అధికారి జి రామ సిద్దార్థ తెలిపారు. ప్రమాదం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేసి సుమారు రూ.5 లక్షల మేర పాఠశాల్లో ఆస్తి నష్టాన్ని నివారించ గలిగినట్లు తెలిపారు. వరుసగా మూడు రోజులు పాఠశాలలకు సెలవు కావడంతో పాఠశాల్లో విద్యార్థులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని తెలిపారు.


గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు పుష్ప గుచ్ఛం అందిస్తున్న కొండయ్య

గవర్నర్ నజీర్‌ను కలిసిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని వాడరేవు ఐటీసీ అతిథి గృహానికి శనివారం వచ్చిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను శాసన సభ్యులు కొండయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీరాల, రామాపురం తీర ప్రాంతంలో పర్యాటక రంగం అభివృద్ధి, చేనేత, టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణం పనులపై ఎంఎల్ఎ వివరించారు. చీరాల చేనేత వస్త్రాల్లో కుప్పడం చీరకు జాతీయ అవార్డు వచ్చిన విషయాన్ని వివరించారు. వీటన్నింటితో చీరాల ప్రాంత అభివృద్ధి తీరుపై ఎమ్మెల్యే కొండయ్య సేవలను గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందించారు.

మహిళలను మోసం చేశారు

ప్రజాశక్తి - భట్టిప్రోలు


సిరాజుద్దీన్

ఎన్నికల ముందు సిఎం చంద్రబాబు మహిళలకు ఇచ్చిన హామీల అమలును విస్మరించారని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ సిరాజుద్దీన్ ఆరోపించా రు. ఎన్నికల హామీకు ముందు 'ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అంటూ మోసపు మాటలు చెప్పారని అన్నారు. ఎన్నికల ముందు చెప్పిన హామీలు ఒక్కటి అమలు చేయలేదని అన్నారు.

అనుమానాస్పదంగా రియల్టర్ మృతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఓలేరు పరిసర ప్రాంతాల్లో గల 216 జాతీయ రహదారి ప్రక్కనున్న నివేశిన స్థలాల ప్లాట్లలో రేపల్లె పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మద్దుల రాజేంద్రప్రసాద్(66) (గ్యాస్ ప్రసాద్) అనుమానాస్పదంగా శనివారం మృతి చెందారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతదేహం పక్కన గుళికలు ప్యాకెట్లు కూల్ డ్రింక్ బాటిల్స్ ఉండటంతో గుళికలు కలుపుకొని తాగి చనిపోయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఆ వివాహతుడైన రాజేంద్రప్రసాద్‌కు నలుగురు సోదరీమణులు ఉన్నారు. సంఘటన తెలుసుకున్న ఎస్ఐ శివయ్య మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

భార్యను హతమార్చిన భర్త

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరులో గత శుక్రవారం అర్ధరాత్రి దారుణం చోటు చేసుకుంది. 20ఏళ్ల క్రితం సల్లూరి మేరి బాబుతో సుబ్బమ్మకు (35) వివాహం జరిగింది. వారికి ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. వివాహం తరువాత నిందితుడు మేరీ బాబుకు మద్యం వంటి చెడు అలవాట్లకు లోనై భార్యను అనుమానిస్తూ తరచూ ఆమెపై శారీరక, మానసిక వేధింపులకు పాల్పడేవాడు. నిందితుడి వేధింపులకు విసిగిపోయిన మృతురాలు సుబ్బమ్మ గ్రామంలోని ఎస్సీ కాలనీ చర్చి బజారులో సొంత ఇంటిని నిర్మించుకొని తన పిల్లలతో కలిసి విడిగా నివాసం ఉంటుంది. అయినప్పటికీ నిందితుడు ఆమె ఇంటికి వెళ్లి వేధించడం కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గత శుక్రవారం అర్ధ రాత్రి సమయంలో ఇంటి ఆరుబయట మంచంపై నిద్రిస్తున్న సుబ్బమ్మపై నిందితుడు మేరి బాబు కత్తితో తలపై నరికాడు. దీంతో సుబ్బమ్మ తలపై గాయాలతో తీవ్ర రక్తస్రావం కావడంతో కింద పడిపోయింది. ఆమెను వెంటనే 108 వాహనం ద్వారా నర్సరావుపేట గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. కాలనీకి చెందిన గేరా అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకటరావు తెలిపారు. నిందితుడు మేరీ బాబు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

పాలనపై పట్టు దొరకలేదా?

అధికారులు పనిచేస్తున్నారా?లేదా?కలెక్టర్ పనితీరు ఎలా ఉంది? ఎస్‌పి పనితీరు ఎలా ఉందంటూ రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగం పనితీరుపై అభిప్రాయ సేకరణ చేస్తోంది. ఆ స్థాయి అధికారుల పనితీరు ఎలా ఉందో తెలుసుకునే పద్ధతి ఇదేనా?అలా ఫోన్ల ద్వారా ప్రజల నుంచి వచ్చే సమాచారం ఆధారంగానే వారి పనితీరును అంచనావేస్తారా?వారిని కొనసాగించడం?లేదా బదిలీ చేయడం అనేది ఈ పద్ధతిలోనేనా అనేది చర్చ సాగుతోంది. ప్రజలతో నేరుగా కలెక్టర్,ఎస్‌పి స్థాయి ఉన్నతాధికారులకు అవసరం ఎంత మేరకు ఉంటుందనేది ఆలోచించాలి. సోమవారం అర్జీలు తీసుకుని గ్రీవెన్సుకు వెళతారు. అక్కడ బాధితులు కలుస్తారు. పరిష్కారం బట్టే వాళ్ల పనితీరును అంచనా వేయడం మంచి పద్ధతే. అందుకు ఉన్నతాధికారుల సమర్ధత కీలకం. అయితే యంత్రాంగం



మొత్తం కూడా పనిచేయాల్సి ఉంది.ఇపుడు ఏడాది పాలన తర్వాత కూడా వాస్తవానికి పాలనపైపట్టులేదనే చర్చ సాగుతోంది. అధికారులు పాలకపక్ష ముఖ్యనేతల మాట వినడం లేదనే గుసగుసలూ ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే ఆశించిన స్థాయిలో పాలనపై కూటమికి పట్టురాలేదనే విశ్లేషణలు ఉన్నాయి. అధికారులు సీరియస్‌గా పనిచేయడం లేదంటన్నారు.ఫలితంగా పాలన వేగంగా లేదు. అధికారుల్లో కూటమి ప్రభుత్వంపై ఆశించినంత శ్రద్ధ కూడా కనిపించడం లేదు. సమన్వయం అంతకన్నా లేదు. మంత్రులకూ, ఎమ్మెల్యేలకూ సమాధానాలు సరిగా చెప్పడం లేదంటున్నారు. ఉదాసీనంగానే ఉన్నారు. గత ప్రభుత్వంలో అధికారులు పాలకపక్షం ఏది చెబితే దాన్ని తూచా తప్పకుండా పాటించారు. చెప్పిందే వేదంగా చేశారంటున్నారు. ఇపుడు అలాంటి లేదంటున్నారు.అన్నిశాఖల్లో ఇది కనిపిస్తోందని భావిస్తున్నారు.అవినీతి తగ్గలేదు. పాలనలో ఏమీ మార్పులేదనే చర్చసాగుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు తాము పాల్గొన్న కార్యక్రమాల్లో ఉపన్యాసాలతో ప్రభుత్వ సంక్షేమం అభివృద్ధిపై ఊదరగొడుతున్నారు. అధికారుల్లో మాత్రం అదేమీ లేదు.సమీక్షల్లో వచ్చిన అంశాలను, ఎమ్మెల్యేలు లేవనెత్తిన సమస్యలకు పరిష్కారం ప్రశ్నార్థకంగా మారాయనే చర్చ సాగుతోంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల్లో పరిస్థితి ఎలాఉందో గుర్తించాకే మార్పు తెచ్చే దిశగానే అధికారులపై అభిప్రాయసేకరణ చేపట్టినట్లు సమాచారం.

అన్నదాత సుఖీభవ కింద రైతులకు పెట్టుబడిసాయం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శి సమీపంలోని వీరాయపాలెంలో లాంచనంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గత ప్రభుత్వం ఒక్కసారే అందించింది. రైతులకు అక్కరకు వచ్చింది. ఇపుడు మూడు దశల్లో వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని వల్ల తమకు ఆ సొమ్ము ఎందుకూ ఉపయోగం లేకుండా పోతుందనే భావన రైతుల్లో ఉంది. మొన్న రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు ఇవ్వగా కేంద్రం రూ.2వేలు ఇచ్చింది.ఇపుడు వ్యవసాయ సీజన్ మొదలైంది.ఖరీఫ్ ముగిసి రబీ కూడా వస్తోంది. ఇచ్చేదంతా ఒక్కసారే ఇస్తే రైతులకు ఉపయోగ పడుతుందని భావిస్తున్నారు. పెట్టుబడిసాయంగా నిజంగా అక్కరకు వచ్చే వీలుంది.మూడుసార్లు ఇవ్వడం కన్నా ఒక్కసారే ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ఇక పెట్టుబడి సాయంలో కౌలు రైతులను పూర్తిగా వదిలేశారు. కారణం కౌలు రైతులకు భూమిలేదు. భూమిని రైతుల నుంచి కౌలుకు తీసుకుని సాగుచేసుకుంటున్నారు. ఈ పథకంలో వారి ఊసేలేదు. వారి చర్చ కూడాలేదు.

జిల్లాలో వర్షాభావం కొనసాగుతోంది. ఖరీఫ్ సాగు ముందుకు సాగలేదు.రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు జాడలేవు. ఇతర రాష్ట్రాల్లో వరదలు వస్తుంటే ఇక్కడ కనీసం సాధారణ వర్షం కూడా లేదు.వాతావరణంలో సమతుల్యత లోపించింది. ఫలితంగానే వర్షాలు పంటలకు సరిపడా కురవలేదు. పదునుకానందున సాగు జరగలేదు. ఖరీఫ్‌కు ఈనెలాఖరకు గడువు ముగియనుంది.ఇప్పటి వరకూ 13.39 శాతం పంటల సాగు జరిగింది. కేవలం 17,285 హెక్టార్లలోనే వివిధ పంటలు వేశారు. ఇవి కూడా ఎండుముఖం పట్టాయి. ఖరీఫ్ పంటలు చేజారుతున్నాయి.రైతులు తీవ్రంగా నష్టం కలగనుంది. దీని ప్రభావం రబీసాగుపై పడకుండా ప్రత్యామ్నాయాలు ఆలోచించాలి. డ్యాములు నిండి నందున కాలువలకు నీరు విడుదలచేస్తే ఆరుతపడి పంటలసాగుకు ప్రాధాన్యత ఇవ్వవచ్చు.

పొగాకు వేలంలో అదే తీరు కొనసాగుతోంది. వ్యాపారుల దోపిడీకి అడ్డుకట్ట పడలేదు.ధరల్లో మార్పులేదు. సిండికేట్‌గానే ఉన్నారు. కిలో పొగాకు ధర రూ.280 మించడం లేదు. కనిష్ట ధరలు రూ.140 దిగజారాయి.లోగ్రేడు పెరుగుతోంది.నోబిడ్‌ల శాతం పెరుగుతోంది. ఇవన్నీ పొగాకు రైతులను నష్టపరిచే అంశాలుగా ఉన్నాయి. ప్రభుత్వాలు చేతులెత్తేశాయి. వేలంలో పోటీనిపెంచే దిశగా చర్యలు లేవు. బర్లీపొగాకు మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తోంది. అదే విధంగా వర్జీనియా పొగాకుపైనా దృష్టి సారించాలి. వేలంలో ప్రభుత్వ రంగసంస్థలు ఉంటే పోటీ పెరుగుతుంది. ఆ దిశగా ఇక్కడ ప్రయత్నాలు లేవు. రైతు సంఘాలు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయాయి. పాలకపక్ష నేతలకే పట్టలేదు. ఏంచేద్దామనే ఆలోచన కూడా వారిలో కనిపించడం లేదు. ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వ గొప్పలు చెప్పు కుంటున్నారే తప్ప పొగాకు రైతులకు ధరలు వస్తున్నాయా? లేదా? అనేది తెలియదా? తెలిసే వదిలేశారు.

హెచ్‌డి బర్లీ పొగాకు కొనుగోలుకు

సెప్టెంబర్ చివరి వరకూ గడువు పెంచాలి

- వ్యాపార సంస్థలు, రైతు సంఘాలలో సమావేశం నిర్వహించాలి
- ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న వి. కృష్ణయ్య

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

హెచ్‌డి బర్లీ పొగాకు కొనుగోలుకు సెప్టెంబర్ చివరి వరకూ గడువు పెంచి పొగాకు రైతులను ఆదుకోవాలని ఎపి రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. కష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు శనివారం ఒంగోలు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఈ సీజన్‌కు ప్రభుత్వం అంచనా వేసిన హెచ్‌డి బర్లీ పొగాకు ఉత్పత్తి 85 లక్షల కిలోలు అని తెలిపారు. ఆగస్టు 6 నాటికి మార్క్‌ఫెడ్ మరియు ప్రైవేట్ కంపెనీలు కలిపి కొనుగోలు చేసిన మొత్తం కేవలం 45.27 లక్షల కిలోలు మాత్రమేని తెలిపారు. రాష్ట్ర కేబినెట్ నిర్ణయం ప్రకారం పొగాకు కొనుగోలుకు ఆగస్టు 20 వరకూ గడవు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ గడువు ఏ మాత్రం అనుకూలం కాదని అభిప్రాయపడ్డారు. రైతుల ఇళ్లలో ఇంకా సగం కంటే ఎక్కువ పొగాకు నిల్వ ఉందన్నారు. వర్షాకాలం దగ్గరపడుతుండటంతో పొగాకు నిల్వ చేయడంతో పాటు నాణ్యత తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం సెప్టెంబర్ చివరి వరకూ గడువు పొడగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన తెలిపారు పొగాకు బోర్డు తాజా గణాంకాల ప్రకారం చిన్న వ్యాపారులు 12.06 లక్షల కిలోలు, జిపిఐ 7.26 లక్షల కిలోలు, కార్టెల్ టూబాకోస్ 1.93 లక్షల కిలోలు, ఐటీసీ 4.28 లక్షల కిలోలు , యార్లగడ్డ ఆగ్రో 1.58 లక్షల కిలోలు, మార్క్‌ఫెడ్ 10.14 లక్షల కిలోలు కలిపి మొత్తం 24 కొనుగోలు సంస్థల్లో చిన్న వ్యాపారులు, మార్క్ ఫెడ్ ఎక్కువ శాతం కొనుగోలు చేసినట్లు తెలిపారు. జిపిఐ, ఐటీసీ కంపెనీలు పరిమితంగా కొనుగోలు చేశాయన్నారు. క్వింటా రూ.9,000 మించి కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోయే ప్రమాదం ఉందన్నారు. ధరల్లోనూ వ్యత్యాసం ఉందన్నారు. మార్క్‌ఫెడ్ సగటు ధర కిలోకు రూ 90.37 కాగా ప్రైవేట్ కొనుగోలుదారులు రూ.70, రూ.80 మధ్యనే చెల్లిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు, కిలో ధర రూ.90 కంటే ఎక్కువగా చాలా అరుదుగా లభిస్తుందన్నారు. ఈధరలతో రైతులు అప్పులపాలు కాక తప్పదన్నారు.వర్జీనియా రకం పొగాకు ధరలు కూడా క్షీణిస్తున్నాయని కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బర్లీ రైతులకు ప్రకటించిన రూ.350 కోట్లల్లో ఒక్క రూపాయి కూడా రైతులకు దక్కలేదని విమర్శించారు. రైతుల సమస్యలపై పొగాకు బోర్డు, కంపెనీలు, రైతు సంఘాలతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించి, మార్క్‌ఫెడ్ మరియు ప్రైవేట్ కంపెనీల చేత పూర్తి స్థాయి కొనుగోలుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జుజ్జూరి జయంతి బాబు, పమిడి వెంకటరావు పాల్గొన్నారు.

నేడు పొందూరులో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఒంగోలు

టంగుటూరు మండలం పొందూరు గ్రామంలో కామ్రేడ్ పమిడి కోటయ్య, వెంకటశేషమ్మ విజ్ఞాన కేంద్రం మరియు ఎసిఎమ్ హాస్పిటల్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు విజ్ఞాన కేంద్రం అధ్యక్షుడు కాట్రగడ్డ రమేష్ బాబు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు యాతం శ్రీనివాసులు తెలిపారు. పొందూరు హైస్కూల్‌లో నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాఇన్న సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.